# ఎటుచూసినా.. గులాబీమయం

పార్టీ జెండాలు ఎగురవేసి.. ఎల్కతుర్తికి పయనమై..
రజతోత్సవానికి వేలాదిగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
'జై తెలంగాణ' నినాదాలతో మార్మోగిన రహదారులు

రజతోత్సవం వేళ పల్లె, పట్టణం.. ఎటుచూసినా గులాబీమయమైంది. దారులన్నీ వరంగల్‌కు మళ్లాయి. ఎంతో కాలానికి పల్లెల్లో పండుగ వాతావరణం కనిపించింది. బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పెనై ఉబికింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కనులారా చూడాలనే ఆతృత పార్టీ శ్రేణుల్లో కనిపించింది. అధినేత మాటలను చెవులారా వినాలనే ఆనందం అభిమానుల్లో ఉరకలేసింది. వరంగల్ సభకు వెళ్లేందుకు ఊరూరా పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పయనమై వెళ్లారు. ముందుగా పల్లెపల్లెనా బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ కేటాయించిన ప్రత్యేక వాహనాల్లో వరంగల్‌కు బయల్దేరి పోయారు. వాహనాల్లో ఉద్యమ పాటలను వింటూ ప్రయాణాన్ని ఎంజాయ్ చేశారు. దీంతో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పల్లెలన్నీ మరోమారు గులాబీ జెండాలతో గుబాళించాయి. – నమస్తే నెట్‌వర్క్


తిరుమలాయపాలెం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ రవిచంద్ర, పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర


ఖమ్మం రూరల్: సభకు వెళ్తున్న కార్యకర్తలు


కూసుమంచి: నేలకొండపల్లిలో జెండా ఎగురవేసిన పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య


ఎర్రుపాలెం : మీనవోలులో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వేంసూరులో జెండా ఆవిష్కరిస్తున నాయకులు


రఘునాథపాలెం : ఖమ్మం 2వ డివిజన్‌లో జెండా ఎగురవేస్తున్న కోటి


రఘునాథపాలెం : ప్రత్యేక బస్సుల్లో రజతోత్సవానికి బయల్దేరిన పార్టీ శ్రేణులు


బోనకల్లు : సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు


కొణిజర్ల : జెండా ఊపి ర్యాలీను ప్రారంభిస్తున్న పోట్ల శ్రీనివాసరావు, కవిత


చింతకానిలో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


కారేపల్లి : వరంగల్ సభకు తరలివెళ్తున్న నాయకులు


పెనుబల్లి ఎస్సీకాలనీలో జెండా ఎగుర వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ముదిగొండ : సువర్ణాపురంలో సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


కూసుమంచి: జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందాళ


ఖమ్మం రూరల్ : జెండా ఆవిష్కరణలో వద్దిరాజు, తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ


జెండా విష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కూసుమంచి: గట్టుసింగారం నుంచి సభకు వెళ్తున్న శ్రేణులు


సత్తుపల్లి : రంగల్‌సభకు బయల్దేరిన కూసంపూడి మహేష్, నాయకులు

## ఖమ్మం-వరంగల్ రహదారిలో బస్సుల నిలిపివేత

### బీఆర్ఎస్ వాహనాలను అడ్డుకున్న ఆర్టీఏ అధికారులు
### నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నేతలు
### డీటీవో వెంకటరమణ, పోలీసులతో వాగ్వివాదం

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27 : వరంగల్ బీఆర్ఎస్ సభకు భారీగా తరలివెళ్తున్న ప్రజలను అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు ప్రయత్నించింది.


ఫోన్‌లో మంత్రి ప్రభాకర్, రవాణశాఖ కమిషనర్ సురేంద్ర మోహన్‌తో మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్

ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు ఖమ్మం–వరంగల్ రహదారిలో తిరుమలాయపాలెం వద్ద ఆదివారం డీటీవో వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు ప్రైవేట్ బస్సులను నిలిపివేసి వాటి నెంబర్ రాసుకొని డ్రైవర్ లైసెన్స్‌లు లాక్కున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య ఘటనా స్థలానికి వెళ్లారు. డీటీవో, పోలీసులతో వాగ్వివాదానికి దిగి వాహనాలను వరంగల్‌కు తరలించారు. వరంగల్ సభకు వెళ్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సైతం తిరుమలాయపాలెంలో ఆగారు. ప్రైవేట్ స్కూల్ బస్సుల తనిఖీపై డీటీవోను ప్రశ్నించారు. రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు తాము తమ విధులను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా పువ్వాడ 25నిమిషాలపాటు అక్కడ కూర్చొని రాష్ట్ర రోడ్డు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్డు రవాణ కమిషనర్ సురేంద్రమోహన్‌తో ఫోన్లో మాట్లాడారు. తాము అధికారులకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వారు తెలిపారు. దీంతో పై అధికారుల ఆదేశాలు లేకున్నా తమ జిల్లాలో కావాలనే బస్సులను అడ్డుకుంటున్నారని డీటీవోతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం టీ మీడియాతో పువ్వాడ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ సభకు భారీగా ప్రజలు రావడం, సభ విజయవంతం కావడం ఖాయమని చెప్పారు. అనంతరం ఆర్డీవో అధికారులు, పోలీసులు వాహనాల తనిఖీని నిలిపివేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## సీపీఎం సీనియర్ నాయకుడు మృతి

### నివాళి అర్పించిన పార్టీ నాయకులు, ప్రముఖులు

కొణిజర్ల, ఏప్రిల్ 27: సీపీఎం సీనియర్ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతుకూలీ సంఘం నాయకుడు లాలాపురం గ్రామానికి చెందిన సంక్రాంతి మధుసూదన్‌రావు(87) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న పలు పార్టీలకు చెందిన ప్రముఖులు మధుసూదనరావు మృతదేహానికి నివాళి అర్పించారు. ఎర్ర జెండా నీడన నేలకొరిగిన ఎర్రామందారం మధుసూదన్‌రావు అని పలువురు కొనియాడారు.


నివాళి అర్పిస్తున్న నాగర్‌కర్నూల్ ఎంపీ, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, సీపీఎం నాయకులు తమ్మినేని, పోతినేని తదితరులు

మధుసూదన్‌రావు మృతదేహాన్ని ఊరేగిస్తూ అనంతరం ఖమ్మంలోని మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ ర్యాలీ పూర్తయ్యేంత వరకు వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, వివిధ పార్టీల నాయకులు తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, మల్లెంపాటి వీరభద్రం, భూక్యా వీరభద్రం, తాళ్లపల్లి కృష్ణ, చింతనిప్పు చలపతి, చెరుకుమల్లి కుటుంబరావు, సంక్రాంతి సుబ్బాయ్య, దొడ్డపునేని కృష్ణార్జునరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, బేగ్ రోశన్, వడ్డే నారాయణరావు, దుర్గాప్రసాద్ ఉన్నారు.

## ఘనంగా రాజా వాసిరెడ్డి జయంతి

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 27 : రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు 265వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో వాసిరెడ్డి సేవా సమితి నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ... వెంకటాద్రినాయుడు అమరావతి రాజధానిగా ప్రజారంజకంగా పరిపాలించారన్నారు. దేవాలయాలను నిర్మించి చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సుబ్బారావు, రామసీతా, మల్లికార్జునరావు, నాగేంద్రకుమార్, నీలిమ, వీరభద్రం, వెంకటేశ్వరరావు, చక్రధర్‌రావు, అర్జున్‌రావు, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, హరిప్రసాద్ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న సంఘం బాధ్యులు

## కశ్మీర్ మృతులకు నివాళి

సత్తుపల్లి, ఏప్రిల్ 27: ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆదివారం మండల పరిధిలోని గంగారం సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ డెవలప్‌మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టి మౌనం పాటించారు. కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్‌బాబు, వందనపు భాస్కర్‌రావు, కన్నారావు, రామమళ్ల సత్యనారాయణ, వెంకట్రావు, శ్రీను, సుభాని పాల్గొన్నారు.


కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న నాయకులు

## ఆశ్రమంలో ఆత్మీయ సమ్మేళనం

కారేపల్లి, ఏప్రిల్ 7: సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి(శాంతి నగర్) ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2004–2005 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి ఘనంగా సత్కరించారు. నాటి ఉపాధ్యాయులు పోతన పోయిన ముత్తయ్య, జి.మాధవరావు, పూర్ణచంద్రావు, రంగయ్య, పెద్ద రమేష్ బాబు, అంజయ్య, జి వెంకటేశ్వర్లు, రంగయ్య, కరుణమై, ప్రపుల్ల, ఉషారాణి, సత్యనారాయణ మాట్లాడుతూ.. తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తుంచుకొని వేడుకకు ఆహ్వానించి సత్కరించడం మరచిపోలేనిదని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆవుల వెంకట్రావు, పృథ్వీరాజ్, ప్రసాద్, వీరకుమార్, హరిదాస్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.


గురువులతో పూర్వ విద్యార్థులు

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

బోనకల్లు, ఏప్రిల్ 27: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ.. పహల్‌గామ్‌లో పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపారన్నారు. ఉగ్రవాదులను, టెర్రరిజాన్ని కూకటి వేళ్లతో రూపుమాపే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. పిల్లలమర్రి వెంకటఅప్పారావు, కూచిపూడి మురళీ, గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ, తెల్లాకుల శ్రీనివాసరావు, బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పాచారి, చలమల హరికిషన్‌రావు, చలమల అజయ్‌కుమార్, బొప్పాల రమేష్, ఉప్పర శ్రీను, ఉప్పర నవ్య, గద్దె రామారావు, కొండేటి అప్పారావు, రచ్చ, శివ, ఎస్.కే.షిలారు, చేపూరి వెంకటేశ్వర్లు, కంసాని సూర్యప్రకాశ్‌రావు పాల్గొన్నారు.


ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

## ముగిసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

ఖమ్మం కమాన్‌బజార్, ఏప్రిల్ 27 : భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఒక విశ్వవిద్యాలయం లాంటిదని ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నితీష్ నారాయణ్ అన్నారు. మూడురోజులుగా ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న 5వ మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం పునాదులపై ఇది నిర్మితమైనదన్నారు. కేంద్ర ప్రభుత్వం హిందుత్వ ఎజెండాతో ముందుకుపోతున్నదన్నారు. ప్రశ్నించిన విద్యార్థులపై బీజేపీ ప్రభుత్వం దేశ ద్రోహం కేసులు నమోదు చేస్తున్నదని మండిపడ్డారు. త్యాగధనులు పుట్టిన గడ్డ ఖమ్మం జిల్లాపై మహాసభలు జరగడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సంఘం జాతీయ అధ్యక్షుడు వీపీ సాను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. సంఘం సీనియర్ నాయకులు చంద్రమోహన్, మాచర్ల భారతి, రవి, మల్లేష్, జావీద్, వై.విక్రమ్, ఉపేందర్, విష్ణు, నవీన్‌రెడ్డి పాల్గన్నారు.


మాట్లాడుతున్న నితీష్ నారాయణ్

## బార్ల నిర్వహణకు రేపు ఎంపిక

ఖమ్మం, ఏప్రిల్ 27: ఖమ్మం పట్టణంలోని మూతబడిన బార్ల స్థానంలో బార్లు నిర్వహించుకొనుటకు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఈ నెల 29వ తేదీ మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ఉదయం 11గంటలకు కలెక్టర్ డ్రా నిర్వహిస్తారని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దకరఖాస్తుదారులు డ్రా నిర్వహించు ప్రదేశానికి వారికీ ఇచ్చిన హాల్‌టికెట్‌తోపాటు హాజరుకావలెనని, మీటింగ్ హాల్‌లోనికి సెల్‌ఫోన్స్ అనుమతించబడవని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోనకల్లు, ఏప్రిల్ 27: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసు మేరకు బోనకల్లు మండలంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం మండలంలోని తూటికుంట్ల గ్రామంలో ఆదివారం పంపిణీ చేశారు. 23 మందికి రూ.6,93,500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## ఏఎంసీ చైర్మన్‌కు పితృవియోగం

రఘునాథపాలెం, ఏప్రిల్ 27 : ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తండ్రి పిచ్చయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సోమ నర్సింహారావు, మన్నెం కృష్ణయ్య, తల్లాడ రమేశ్ వీ వెంకటాయపాలెంలోని పిచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేడు దిశ కమిటీ సమావేశం

ఖమ్మం, ఏప్రిల్ 27: కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 28వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ(దిశ) కమిటీ సమావేశాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు, దిశ కమిటీ చైర్మన్ రామసహాయం రఘురాంరెడ్డి అధ్యక్షతన చేపట్టనున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో నిర్దేశిత కేంద్ర పథకాల అమలులో ప్రగతి, చర్యలపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు.

## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 27: ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన భూభారతి పోర్టల్‌పై సత్తుపల్లి పట్టణంలోని వేంసూరు రోడ్డు మెట్ట ఆంజనేయస్వామి ఆలయం ముందు ఉన్న ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ యోగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఆర్డీవో బీ.రాజేందర్‌గౌడ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, రైతుసంఘం నాయకులు పాల్గొనాలని కోరారు.